'ప్రైవేట్' ఫీజుల దోపిడీని అరికట్టండి

రవీంద్రభారతి, జూన్ 23 : రాష్ట్రంలో అధిక ఫీజులు వసూలుచేస్తూ దోపిడీకి పాల్పడుతున్న ప్రైవేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకొని, అధిక ఫీజుల వసూళ్లను అరికట్టాలని ఆమ్‌ఆద్మీపార్టీ రాష్ట్ర నేతలు డిమాండ్ చేశారు. అలాగే విద్య హక్కు చట్టాన్ని తక్షణమే అమలు చేసి ప్రైవేట్ పాఠశాలలలో నిరుపేద విద్యార్థులకు 25% సీట్లు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని పార్టీ నేతలు సోహైల్, డా. లక్ష్య నాయుడు, సలావుద్దీన్ అన్నారు. హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణిలో వారు డిప్యూటీ కలెక్టర్‌కు విజ్ఞప్తి చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లేకపోవడంతో విద్యార్థుల తల్లి తండ్రులు ప్రైవేట్ పాఠశాలలను ఆశ్రయిస్తున్నారని, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు అధిక ఫీజుల తోపాటు డొనేషన్లు, వార్షిక ఫీజులు, స్కూల్ డ్రెస్ లు, పుస్తకాలు వంటివి బలవంతంగా అంటగట్టి దోపిడీకి గురిచేస్తున్నారని తెలిపారు. దీంతో విద్యార్థుల తల్లితండ్రులపై మోయలేని ఆర్థిక భారం పడుతుందని చెప్పారు. సకాలంలో ఫీజులు చెల్లించలేకపోతే స్కూళ్ల నుంచి వెళ్లగొట్టడం, హాల్ టికెట్లు, టీసీలు ఇవ్వకపోవడం వంటి దుర్మార్గపు చర్యలకు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు పాల్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. విద్యార్థులు హక్కుల పరిరక్షణలో రాష్ట్ర ప్రభుత్వం పుర్తిగా విఫలమైందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రైవేట్ పాఠశాలల అధిక ఫీజులను నియంత్రించాలని డిమాండ్ చేసారు.

విద్య రంగాన్ని బలోపేతం చేయాలి

కలెక్టర్ హరిచందనకు మెమెంటో అందజేస్తున్న ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు

చార్మినార్, జూన్ 23 : విద్యారంగాన్ని బలోపేతం చేయాలని హైదరాబాద్ కలెక్టర్ హరిచందన దాసరి ఉపాధ్యాయులకు సూచించారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్షుల ప్రధాన కార్యదర్శులు శ్రీవాటి శ్రీనాథ్, ఎస్ విజయ భాస్కర్‌లు కార్యాలయంలో కలెక్టర్‌ను కలిసి అభినందనలు తెలిపి, మెమెంటోను అందించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో కలెక్టర్ విద్యను మరింతగా బలోపేతం చేయడానికి ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్‌లో విద్యాభివృద్ధికి తగిన సలహాలు సూచనలు ఇవ్వాలని కలెక్టర్ కోరినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. ప్రభుత్వం విద్యారంగానికి ఇతోధికంగా కృషి చేస్తున్నదని దానికి ఉపాధ్యాయుల సంపూర్ణ సహాయ సహకారాలు అందించాలని కోరినట్లు తెలిపారు. హైదరాబాద్ జిల్లాలో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచాలనీ సూచించారు. శ్రీనాథ్, విజయభాస్కర్‌లు మెమెంటో ద్వారా అభినందనలు తెలిపినందుకు కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు.

బోనాల ఉత్సవాలకు ఏర్పాట్లు చేయండి

● ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

తన కార్యాలయంలో అధికారుల సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

గోల్నాక, జూన్ 23 : బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అంబర్ పేట నియోజక వర్గ వ్యాప్తంగా ఉన్న దేవాలయాల వద్ద అన్ని ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అధికారులను ఆదేశించారు. రానున్న బోనాలను పురస్కరించుకొని సోమవారం గోల్నాక లోని క్యాంపు కార్యాలయంలో జీహెచ్ఎంసీ వివిధ విభాగాల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. కొన్ని ప్రాంతాల్లో డ్రైనేజీ పొంగిపొర్లుతుందని మురుగు నీటిలో వేడుకలు ఎలా జరుపుకోవాలని ప్రజలు ప్రశ్నిస్తున్నారని తెలిపారు. బస్తీవాసుల నుంచి వచ్చే ఫిర్యాదులను అధికారులు ఎప్పటికప్పుడూ పరిష్కరించాలని ఆయన అదేన్నారు. పండుగ సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా దేవాలయాల వద్ద రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని, దేవస్థాన పరిసరాలు పరిశుభ్రంగా, హైజెనిక్‌గా ఉండేలా శానిటేషన్ పనులు చేపట్టాలని, దేవాలయాల చుట్టూ వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సమావేశంలో డీఈఈలు ప్రశాంతి, ప్రవీణ్ కుమార్, ఏఈలు మనీషా, సబితతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

ఇంటికో మొక్కను నాటి పర్యావరణాన్ని రక్షించాలి

ఈస్ట్ జోన్ డీసీపీ కార్యాలయ ఆవరణంలో మొక్క నాటిన డీసీపీ, అడిషనల్ డీసీపీ, సెంట్రల్ పీస్ కమిటీ ఈస్ట్ జోన్ ప్రతినిధులు

అంబర్ పేట/ కాచిగూడ/ సుల్తాన్‌బజార్/ కార్వాన్ , జూన్ 23: అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని అంబర్‌పేట సీపీఎల్ రోడ్ లోని ఈస్ట్ జోన్ డీసీపీ కార్యాలయ ఆవరణలో సోమవారం డీసీపీ డాక్టర్ బాలస్వామి, అడిషనల్ డీసీపీ నరసయ్యలు ముఖ్య అతిథులుగా పాల్గొని మొక్కలను నాటారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.. డ్రగ్స్ అవేర్‌నెస్ కార్యక్రమంలో భాగంగా జోన్ పరిధి లోని అన్ని పోలీస్ స్టేషన్ల ఆవరణలో పోలీస్ అధికారులు సిబ్బంది మొక్కలను నాటినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబర్‌పేట సీఐ కిరణ్‌కుమార్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అరుణ, సెక్షన్ ఆఫీసర్ శ్రీనివాస్, శాంతి సంఘం అధ్యక్షుడు నారాయణరెడ్డి, ఉపాధ్యక్షుడు శరత్ శ్యాం, కన్వీనర్ సయ్యద్ ఖాలీద్ షా, ఫరీద్ ఉద్దీన్ , పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలకు బానిసలు కావద్దు ..

తాళ్లగడ్డ హనుమాన్ ఆలయం వద్ద స్థానికులకు మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పిస్తున్న టప్పాచబుత్రా పోలీసులు

ప్రజలు మాదక ద్రవ్యాలకు బానిసలు కావద్దని, డ్రగ్స్‌కు దూరంగా ఉంటూ జీవితాలను కాపాడుకోవాలని కాచిగూడ ఇన్‌స్పెక్టర్ తల్లోజు జోత్స్న విజ్ఞప్తి చేశారు. డ్రగ్స్ అవేర్నెస్ కార్యక్రమంలో భాగంగా సోమవారం కాచిగూడ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో కాచిగూడ సీఐ జోత్స్న, ఎస్సైలు సుభాష్, రవికుమార్, నరేశ్, సిబ్బంది మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఎస్ఐ పి. రవికుమార్, ఎస్ ఐలు డి.సుభాశ్, హెచ్.నరేశ్‌తో పాటు పీస్ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంలో ..

కోఠి లోని వీరనారి చాకలి ఇలమ్మ మహిళా విశ్వవిద్యా లయంలో మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా ప్రమాదాల గురించి అవగాహన కల్పించడానికి ఈస్ట్ జోన్ డీసీపీ బి. బాలస్వామి, అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ ఎం. మత్తయ్య, సుల్తాన్ బజార్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె. నర్సింహ, సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మధుసూదన్లతో కలిసిమొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పీస్ కమిటీ సభ్యుడు జె. సత్యనారాయణ తన బృంద సభ్యులు, వర్సిటీ అధ్యాపకులు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

కాచిగూడ పీఎస్ ప్రాంగణంలో మొక్కలు నాటిన కాచిగూడ సీఐ జోత్స్న, ఎస్సైలు, పీస్ కమిటీ ప్రతినిధులు

చాకలి ఇలమ్మ మహిళా విశ్వ విద్యా లయంలో మొక్కనాటిన ఈస్ట్ జోన్ డీసీపీ బి. బాలస్వామి, అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ ఎం. మత్తయ్య

ఒకేరోజు ఐదు పుణ్యక్షేత్రాల దర్శనం

మెహిదీపట్నం, జూన్ 23 : మెహిదీపట్నం పరిసర ప్రాంత ప్రజలకు పుణ్యక్షేత్రాలను దర్శించుకొనుటకు టీజేఎస్ ఆర్టీసీ మెహిదీపట్నం డిపో నుంచి టూర్ ప్యాకేజీని ప్రారంభించింది. ఇందులో భాగంగా శుక్రవారం నుంచి (తేదీ 27.06. 2025)ఉదయం 5 గంటలకు మెహిదీపట్నం నుంచి బస్సు బయలుదేరి లక్నవరం, ములుగు జిల్లా, రామప్ప దేవాలయం ములుగు, కోట గుళ్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా, వెయ్యి స్తంభాల గుడి వరంగల్ జిల్లా అలాగే భద్రకాళి టెంపుల్ వరంగల్ జిల్లాలను సందర్శింపజేసి తిరిగి మెహిదీపట్నంకు సురక్షితంగా చేరుస్తారు. ఇందుకుగాను పెద్దలకు రూ. 1050, పిల్లలకు రూ. 630 చెల్లించవలసి ఉంటుందని, టీ, టిఫిన్, భోజన ఖర్చులు, ఆలయ టికెట్ ఖర్చులను భక్తులే చెల్లించుకోవలసి ఉంటుందన్నారు. 35 నుంచి 40 మంది ప్రయాణికులు ఒకే కాలనీలో ఉంటే బస్సు అక్కడ నుండే ప్రారంభించడం జరుగుతుందని, తిరిగి అదే ప్రదేశానికి చేర్చడం జరుగుతుందని మెహిదీపట్నం డిపో మేనేజర్ బీవీ కృష్ణ మూర్తి తెలియజేశారు. ఆసక్తి ఉన్నవారు డిపో మేనేజర్ ఫోన్ నంబర్ 9959226133, 9493345129, 7075050005లలో సంప్రదించాలని సూచిస్తున్నారు.

అర్హులైన వారికే డబుల్ బెడ్‌రూమ్‌లు కేటాయించాలి

కలెక్టర్ హరిచందనకు వినతిపత్రం సమర్పించిన బీఆర్ఎస్ నాయకుడు ఎం ఆనంద్‌కుమార్‌గౌడ్

అబిడ్స్, జూన్ 23 : అర్హత కలిగిన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని గోషామహల్ బీఆర్ఎస్ నాయకుడు ఎం. ఆనంద్‌కుమార్‌గౌడ్ హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందనను కోరారు. సోమవారం ఆయన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ హరిచందనను కలిసి వినతి పత్రం సమర్పించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం గోషామహల్ నియోజకవర్గం మంగళహాట్ డివిజన్లోని శివలాల్ నగర్‌లో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను ఎక్సైజ్ కేసులు ఉండి, నష్టపోయిన వారికి కేటాయించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇటీవల కొందరు స్థానికులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అక్రమంగా తమ వారికి కట్టబెట్టేందుకు కొన్ని పేర్లను లిస్టులో చేర్చినట్లు తన దృష్టికి వచ్చిందని, ఈ విషయమై రీ ఎంక్వయిరీ చేయించి అర్హులైన వారికి మాత్రమే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించేలా చూడాలని ఆనంద్ కుమార్ గౌడ్ కలెక్టర్‌ను కోరారు. దీంతో కలెక్టర్ రీ ఎంక్వయిరీ జరిపించి, అర్హులకే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు ఆనంద్ కుమార్ గౌడ్ తెలిపారు.

అలరించిన నృత్య విభావరి

నృత్య ప్రదర్శనలతో అలరించిన ఔత్సాహిక కళాకారులను సత్కరించిన వక్తలు

తెలుగుయూనివర్సిటీ, జూన్ 23: తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో నటరాజ నృత్య సాహితీ సమితి ఆధ్వర్యంలో తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో నాట్య తరంగిణి-2025 శీర్షికన జరిగిన నృత్య విభావరి ఆహూతులను విశేషంగా అలరించింది. నటరాజ నృత్య సమితి వ్యవస్థాపకురాలు ప్రముఖ నృత్య గురువు కె. తరంగిణి శిష్య బృందం వేదికపై ప్రదర్శించిన భారతీయ శాస్త్రీయ నృత్యాంశాలు ఆహూతులను విశేషంగా అలరించాయి. సైబరాబాద్ మెట్రోపాలిటన్ అదనపు జూనియర్ సివిల్ జడ్జి పి. నిషిక, ట్రాఫిక్ అదనపు డీసీపీ రామదాసు తేజవత్, ఆధ్యాత్మిక వేత్త పి. మీనాక్షి శ్రీనివాస్ తదితరులు పాల్గొని చిన్నారి నృత్య కళాకారులను అభినందించారు.

పారిశుధ్య నిర్వహణ సక్రమంగా చేయాలి

పారిశుధ్య నిర్వహణ సక్రమంగా చేయాలని

అంబర్‌పేట డీసీ మారుతిదివాకర్ అన్నారు. సోమవారం గోల్నాక వార్డు కార్యాలయంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హేమలతతో కలిసి పారిశుధ్య సూపర్‌వైజర్లు, ఎస్ఎఫ్ఏ లతో సమావేశం నిర్వహించారు. సర్కిల్ పరిధిలో పారిశుధ్య సమస్యలు రాకుండా చూసుకోవాలని అన్నారు. – అంబర్ పేట, జూన్ 23

హబీబ్ నగర్ లో రౌడీషీటర్లకు కౌన్సెలింగ్

ప్రజల శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అసాంఘిక శక్తులను ఉపేక్షించేది లేదని దక్షిణ, పశ్చిమ మండలం డీసీపీ జి. చంద్రమోహన్ అన్నారు. సోమవారం సాయంత్రం హబీబ్ నగర్ పోలీస్‌స్టేషన్లో రౌడీ షీటర్లకు డీసీపీ కౌన్సెలింగ్ నిర్వహించారు. ప్రస్తుతం రౌడీ షీటర్ల కదలికలపై వివరాలను తెలుసుకున్నారు. బోనాల పండుగ నేపథ్యంలో రౌడీ షీటర్లు జాగ్రత్తగా మసులుకోవాలని హెచ్చరించారు. ఎక్కడైనా గొడవలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆసిఫ్ నగర్ ఏసీపీ విజయ శ్రీనివాస్, హబీబ్‌నగర్ సీఐ టి. పురుషోత్తంరావు పాల్గొన్నారు.

– మెహిదీపట్నం, జూన్ 23

నోట్ పుస్తకాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

నోట్ పుస్తకాలు పంపిణీ

సుల్తాన్ బజార్, జూన్ 23 : రామ్‌కోఠి చౌరస్తాలోని శ్రీ శక్తి గణపతి దేవాలయం చైర్మన్ మటం సత్యనారాయణ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రామ్‌కోఠిలో ఉన్న శక్తి గణపతి దేవాలయం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం పేద విద్యార్థులకు ఎనిమిది లక్షల రూపాయల విలువచేసే 27 వేల నోటు పుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, స్వామీజీలు, నాయకులు గోవిందరాటి శైలేందర్ యాదవ్, కమిటీ సభ్యులు రఘునందన్, ఆనంద్ పాల్గొన్నారు.

విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ..

అంబర్ పేట : సాఫ్ట్ వేర్ ఇంజినీర్ దగ్గుపాటి ఫణీంద్ర బాగ్ అంబర్‌పేట బతుకమ్మ కుంటలోని గోషామహల్ ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల విద్యార్థులకు జామెంట్రీ బాక్సులు, ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులను పంపిణీ చేశారు. ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల గోషామహల్ ప్రధానోపాధ్యాయులు వేణు మాధవ శర్మ, టీచర్లు రూప, అన్నపూర్ణ, మాధురి, మల్లికార్జున్ గుప్తా, వర్జిని కుమారి, శరత్ బాబు, శమున ముబీన్, అనూరాధ, ఆషియా ఫాతిమా, అసిఫా ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

'ప్రజల కథే నా ఆత్మకథ' అందజేత

ఆత్మకథ పుస్తకాన్ని వినోద్ యాదవ్‌కు అందజేస్తున్న దత్తాత్రేయ

కాచిగూడ, జూన్ 23 : హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ రచించిన 'ప్రజల కథే నా ఆత్మకథ' ఆటో బయోగ్రఫీ పుస్తకాన్ని ఓబీసీ మోర్చా హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు చిట్టబోయిన వినోద్‌యాదవ్‌కు గవర్నర్ దత్తాత్రేయ సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో అలై బలై కమిటీ చైర్మన్ బండారు విజయలక్ష్మి పాల్గొన్నారు.

దత్తాత్రేయను కలిసిన దేవర వంశీ ..

కార్వాన్, : హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ తన జీవితం గురించి వ్రాసిన ప్రజలే కథే నా ఆత్మకథ పేరుతో రచించిన పుస్తకాన్ని ఆయన చేతుల మీదుగా అందుకుంటున్న గుడిమల్కాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు దేవర వంశీ.

శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు

ముఖర్జీ వర్ధంతి సందర్భంగా మొక్కలు నాటుతున్న కార్పొరేటర్ ఉమాయాదవ్

కాచిగూడ, జూన్ 23: శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా కాచిగూడ డివిజన్ నింబోలిఅడ్డ కార్యాలయంలో సోమవారం శ్యాంప్రసాద్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించి, అనంతరం ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సంతోష్ ,సాయికుమార్, ఎస్ఎస్ రాము, మురళి, భీమ్రాజ్, రవియాదవ్, ఓంప్రకాశ్, రామారావు, రామకృష్ణ, లావణ్య, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

అబిడ్స్‌లో..

శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీకి నివాళులర్పిస్తున్న నాయకులు

అబిడ్స్, జూన్ 23: భారతీయ జన సంఘ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను మోజంజాహి మార్కెట్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో జాంబాగ్ కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్ పాల్గొని శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బంగారు సుధీర్‌కుమార్, అమర్ సింగ్, రాజ్‌కుమార్, రఘునాథ్, మహేందర్, జై తివారి, వెంకట్‌రెడ్డి, అరుణ్ జగపతి, జనార్దన్,సతీశ్, కిరణ్, నవీన్, బాలరాజ్, శ్రీకాంత్, అజ్జు, భాను ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

అజంతా రైల్లో దొంగతనం

కాచిగూడ, జూన్ 23: అజంతా రైల్లో దొంగతనం జరిగింది. కాచిగూడ రైల్వే సీఐ ఎల్లప్ప వివరాల ప్రకారం.. బంజారాహిల్స్ ప్రాంతానికి చెందిన అనురాగ్ జయంత్ ఐఏఎస్ భార్య అభగుప్త(34)అజంతా రైల్లో కాచిగూడ వస్తుండగా మార్గమధ్య అభగుప్త బ్యాగును గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించారు. అందులో రెండు జతల బంగారు చెవి రింగులు, రూ. 3000 డెబిట్, క్రెడిట్ కార్డ్స్ ఉన్నట్లు పోలీసులు తెలిపారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న కాచిగూడ రైల్వే పోలీసులు నిజామాబాద్ రైల్వే పోలీస్ స్టేషన్ కు బదిలీ చేసినట్లు సీఐ తెలిపారు

మొహర్రం ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యేలు, డీసీపీ

ఎమ్మెల్యేలతో కలిసి మాతం ర్యాలీ నిర్వహించే మార్గాన్ని పరిశీలిస్తున్న డీసీపీ స్నేహమెహ్రో

చార్మినార్, జూన్ 23 : షియా వర్గీయులు ఎంతో పవిత్రంగా భావించే మొహర్రం సంతాప దినాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకువాలని చార్మినార్, యాకుత్ పుర ఎమ్మెల్యేలు మీర్ జుల్ఫీకర్ అలీ, జాఫర్ హుస్సేన్ మేరాజ్ అధికారులను ఆదేశించారు. సోమవారం పోలీస్ అధికారులతో కలిసి మెహర్రం 10వ రోజున నిర్వహించే మాతం ర్యాలీ మార్గాన్ని ఎమ్మెల్యేలు పోలీస్ అధికారులతో కలిసి పరిశీలించారు. యాకుత్ పుర బీబీకా అలావా నుంచి ప్రారంభమయ్యే మాతం ర్యాలీ కోట్ల అలీజా, చార్మినార్, గుల్జర్ హౌస్, మీర్ ఆలం మండి దారుల్ షిఫా మీదుగా చాదర్‌ఘాట్ వరకు సాగుతుంది. ఈ మార్గంలో ఏనుగు అంబారిపై అలవాను ప్రతిష్టించి మొహర్రం 10వ రోజున షియా వర్గీయులు తమ పూర్వికుల త్యాగాలను స్మరిస్తూ మాతం నిర్వహిస్తూ ర్యాలీని చేపడతారు. ఏనుగు వెళ్లే మార్గంలో ఎలాంటి అవంతరాలు తలేత్తకుండా ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల పని తీరు మరింత మెరుగ్గా ఉండాలని ఎమ్మెల్యే లు సూచించారు. మాతం నిర్వహించే రోజున పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ర్యాలీ కొనసాగే మార్గంలో జీహెచ్ఎంసి అధికారులు ప్రధాన రహదారిపై గుంతలు లేకుండా, రోడ్లను మెరుగుపర్చాలన్నారు. వాటర్ వర్క్స్ అధికారులు మంచినీటి కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మండల డీసీపీ స్నేహ మెహ్రో తోపాటు అదనపు డీసీపీ జావేద్, మీర్ చౌక్ ఏసీపీ నాగేశ్వర్ రావు పాల్గొన్నారు.

టీఎన్జీవో ఈఎస్ఐ యూనిట్ నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవం

టీఎన్జీవో ఈఎస్ఐ యూనిట్ నూతన కార్యవర్గ సభ్యులకు పత్రాలను అందజేసి అభినందిస్తున్న కురాడి శ్రీనివాస్

సుల్తాన్‌బజార్ జూన్ 23: టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా ఎస్ఐ యూనిట్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. సోమవారం చేంజ్ హైదరాబాద్ జిల్లా శాఖ అసోసియేట్ అధ్యక్షుడు కేఆర్ రాజ్‌కుమార్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా ఈఎస్ఐ యూనిట్ అధ్యక్షుడిగా కోల వాసు, అసోసియేట్ అధ్యక్షుడిగా పి. రాజ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా పి. శ్రీనివాస్, రఫీ ఉద్దీన్, జి. వంశీధర్‌రెడ్డి, సి. సత్యనారాయణ, హలీమా బేగం, కార్యదర్శిగా సయ్యద్ గౌసుద్దీన్ జాఫరి, సంయుక్త కార్యదర్శులుగా ఫారూఖ్, జె. క్రాంతికుమార్, చందన, అసదుల్లా ఖాన్, కోశాధికారిగా జుబరుద్దీన్, కార్యనిర్వాహ ణ కార్యదర్శిగా అఖిలాన్, ప్రచార కార్యద ర్శిగా ఎం. శరత్ చంద్ర, కార్యవర్గ సభ్యులుగా ఎన్. యాదగిరి, కార్తీక్, ఎన్. చంద్రారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి తెలిపారు. ఈ సందర్భంగా నాంపల్లి గృహకల్ప ఆవరణలోని టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ కార్యాలయంలో జిల్లా శాఖ కార్యదర్శి కురాడి శ్రీనివాస్ నూతనంగా ఎన్నికైన ఈఎస్ఐ యూనిట్ సభ్యులకు నియామక పత్రాలని అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో కేంద్ర సంఘం క్రీడా కార్యదర్శి శంకర్, హైదరాబాద్ జిల్లా శాఖ సభ్యులు ఏవీవి శ్రీధర్ నాయుడు, ముఖిమ్ ఖురేషి, ఏపీఆర్ఓ మహమ్మద్ వహీద్ తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ ఉస్మానియా దవాఖాన నూతన కార్యవర్గం..

తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ ఉస్మానియా దవాఖాన యూనిట్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. సోమవారం నూతన కార్యవర్గ సభ్యులను ఉస్మానియా దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ రాకేష్ సహాయ్‌కి పరిచయం చేస్తూ నియామక పత్రాలను అందజేయడం జరిగిందని యూ నియన్ రాష్ట్ర అధ్యక్షుడు రాబర్ట్ బ్రూస్ తెలిపారు. అంతేకాకుండా ఉద్యోగుల సమస్య లు వివరించటం జరిగిందని అన్నారు. తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు పి. హనుమంతరావు, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎం డీ. ఫరూక్, ఉస్మానియా దవాఖాన యూనిట్ కార్యదర్శి బి. రవి, సహాయ కార్యదర్శి జి. బాబు, కే. నర్సింగ్‌రావు, కార్యవర్గ సభ్యులు స్వప్న, పద్మిని, లావణ్య, స్వరూప, వనిత, డి. సావిత్రి పాల్గొన్నారు.

ఆకట్టుకున్న 'ముద్ర మంజీరం' నృత్య ప్రదర్శన

నృత్య కళాకారులను సత్కరించిన వక్తలు

తెలుగుయూనివర్సిటీ, జూన్ 23 : విజయ మాధవి సేవా సాంస్కృతిక అకాడమీ ఆధ్వర్యంలో ముద్ర మంజీరం 2 శీర్షికన నాంపల్లి లోని ఆర్ వీబీలో నిర్వహించిన నృత్య విభావరి విశేషంగా అలరించింది. అకాడమీ అధ్యక్షురాలు, నృత్య గురువు విజయ మాధవి నేతృత్వంలో భారతీయ నృత్య కళా రంగాలలో శిక్షణ పొందిన కళాకారులు ముద్ర మంజరి శీర్షికతో నిర్వహించిన కార్యక్రమంలో తమదైన శైలిలో నృత్యాలు చేసి ఆహూతులను అలరించారు. మిమిక్రీ రమేశ్, ఆరోగ్య నిపుణులు అను ప్రసాద్, నృత్య గురువులు సుధాకర్‌రెడ్డి, ఎన్. శ్రీనివాస్‌రెడ్డి, ఎం. కిరణ్మయి తదితరులు పాల్గొని కళాకారుల ప్రతిభను ప్రశంసించి ఘనంగా సత్కరించారు.

పోచమ్మ ఆలయంలో బోనాల సమావేశం

నాంపల్లి నియోజకవర్గ రెడ్ హిల్స్ డివిజన్ పటేల్ చమన్ లోని ఏడుగుడుల పోచమ్మ దేవాలయంలో రానున్న ఆషాఢ బోనాల ఉత్సవానికి సంబంధించిన ఏర్పాట్లపై సోమవారం సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశాన్ని నాంపల్లి శ్రీ ఏడుగుడుల పోచమ్మ ఆలయ చెర్మన్ సీహెచ్ ఆనంద్ కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రదీప్‌అగర్వాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆనంద్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ బోనాలను అత్యంత వైభవంగా నిర్వహించడానికి పకడ్బందీ ఏర్పాట్లు చేపడుతున్నామన్నారు. దేవాలయ కమిటీ అధ్యక్షులు, బస్తీ అధ్యక్షులు, కార్యదర్